

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 37 గురువారం 22 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు..




3లో

## 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్



2లో

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం

## అమెరికాలో ఉండలేం!

- భారత్ కు తరలివస్తున్న ఐటీ నిపుణులు
- 2026లో ఆల్ టైమ్ రికార్డు దిశగా వలసలు
- ఈ తొమ్మిది నెలల్లోనే 12,700 మంది స్వదేశానికి రాక
- హెచ్1బీ వీసా అనిశ్చితి, లేఆఫ్స్ తో ఆందోళన
- భారత్ లో గ్లోబల్ కంపెనీల విస్తరణతో పెరుగుతున్న అవకాశాలు




2లో

## రాష్ట్ర పక్షిని బోనులో బంధిస్తే కఠిన చర్యలు: సీపీ సజ్జనార్



హైదరాబాద్,**నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను బోనులో బంధించి పైశాచికానందాన్ని పొందితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. దసరా సందర్భంగా కొంతమంది పోకిరీలు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పాలపిట్టలను బంధించిన విషయం తెలిసిన సిటీ పోలీసులు.. రంగంలోకి దిగి నాలు పాలపిట్టలను కాపాడి, అటవీ శాఖ అధికారుల సహకారంతో స్వేచ్ఛగా వదిలేసినట్లు తెలిపారు. ఈ మేరకు సీపీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. నగర ప్రజలకు దిశా నిర్ధేశం చేస్తూ పోస్టు చేశారు. ఉప్పల్ మినీ స్టేడియంలో జరిగిన దసరా వేడుకల్లో పాలపిట్టను ఎగురవేసిన ఘటనపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ఉప్పల్‌కు చెందిన చంద్రశేఖర్, పరమేశ్వర్‌రెడ్డితోపాటు మరికొందరి ప్రమేయం ఉననట్లు గుర్తించినట్లు మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా అటవీ అధికారి వేణుమాధవ్ తెలిపారు.

వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన దసరా వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి తదితరులు పాలపిట్టలను ఎగురవేశారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తుల తెలిపారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ భేటీ

పాల్గొననున్న డిప్యూటీ సీఎం,- టీపీసీసీ అధ్యక్షుడు
ఎల్‌నినో పరిస్థితులు..- తీసుకోవాల్సిన చర్యలపై చర్చ



హైదరాబాద్, :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో ఇండీ కూటమి ఆధ్వర్యంలో నవంబరు 1న జరగనున్న భారీ ర్యాలీపై ఈ భేటీలో చర్చించనున్నారు. ప్రగతి భవన్‌లో జరగనున్న ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌తోపాటు డీసీసీ అధ్యక్షులు కూడా పాల్గొననున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభా వం ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది, ప్రభు త్వం తరఫున తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలేంటన్న దానిపై ఈ సమావేశంలో సమీక్షించనున్నారు. అలాగే నవంబరు 1న ఎస్ఐఆర్‌కు వ్య తిరేకంగా ఢిల్లీలో జరగనున్న భారీ ర్యాలీలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర ముఖ్య నేతలు తప్పనిసరిగా పాల్గొనాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి వివరించనున్నారు. ఇక మార్చిలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ నవంబరు 6న ముగియనుంది. ఈ నేపథ్యంలో పార్టీ తరఫున ఓటరు నమోదు కార్యాచరణ వేగవంతం చేయడంపై రెండు నియోజకవర్గాల పరిధిలోని ఆరు ఉమ్మడి జిల్లాల ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌చార్జి మంత్రుల కు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు.



## కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న కేపీ వివేకానంద

హైదరాబాద్, **నీలగిరి వార్త**

బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద తన పుట్టినరోజు పురసరించుకుని పార్టీ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆయనకు ఆశీస్సులు అందజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండునూరేండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నతంగా ఎదగాలని దీవించారు.

కేసీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, అటవీ అభివృద్ధిసంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఉన్నారు.

- మిగతా 2లో పేజిలో




## మద్యం అమ్మకాల్లో మాత్రం అద్భుతమైన ప్రణాళిక

- దసరాకు పల్లెల్లో పారిన మద్యపుటేరులు
- పండుగనాడు రూ. 755 కోట్ల అమ్మకాలు
- 19 నాటికే రూ.2,054 కోట్లు దాటిన విక్రయాలు

హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): చెరువులు ఎండిపోయి.. కాలువల్లో నీరు లేక, వేసిన పంటలు చేతికి రాక రైతాంగం నెత్తీనోరూ కొట్టుకుంటుంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన సర్కార్, మద్యం అమ్మకాల్లో మాత్రం అద్భుతమైన ప్రణాళికను అమలుచేసింది. నీళ్లను ఎత్తిపోసేందుకు, విద్యుత్తు సరఫరా చేయడంలో చేతులెత్తేసిన పాలకులు, రాష్ట్రంలోని 17 మద్యం డిపోల నుంచి లారీల కొద్దీ మద్యం

మిగతా 2లో

## రాష్ట్ర అధికార పీఠంలో అంతర్గత యుద్ధం తారాస్థాయికి

- ఉత్సవ విగ్రహంగా మిగిలిన సీనియర్ మంత్రి
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాఖలన్నీ ముఖ్యనేత గుప్పిట్లోకి..
- సీఎంవో కనుసన్నల్లో రెండు శాఖల కీలక విభాగాలు
- పౌరసరఫరాల్లో పోలీస్ మార్ యాక్షన్.. మంత్రికి తెలియకుండా దాడులు, అరెస్టులు
- ఇరిగేషన్‌లో పాగా వేసిన పొరుగు రాష్ట్ర అధికారులు
- బిల్లులు, పోస్టింగుల్లో మంత్రి ఉత్తమ్ సిఫార్సుకు బ్రేక్




హైదరాబాద్, అక్టోబర్ 21 **నీలగిరి వార్త**

: రాష్ట్ర అధికార పీఠంలో అంతర్గత యుద్ధం తారాస్థాయికి చేరిందా? ముఖ్యనేత క్రమంగా సీనియర్ మంత్రుల శాఖలను తన గుప్పిట్లోకి తీసుకుంటున్నరా? ఇప్పటికే సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఏకాకిని చేసేశారా? ఆయన శాఖల్లో పోస్టింగులు, బదిలీల నుంచి కాంట్రాక్టర్ల బిల్లులు తదితర అన్ని కీలక నిర్ణయాలు ఉన్నత స్థాయిలో జరిగిపోతున్నయా? ఆయనను ఉత్సవ విగ్రహంగా మార్చే వ్యూహం అమలవుతున్నదా? ప్రస్తుతం సచివాలయ వర్గాల్లో జరుగుతున్న చర్చ ఇది.పౌరసరఫరాల శాఖ, సాగునీటిపారుదల శాఖల్లో ఉత్తమ్ ఆదేశాలకు బ్రేకులు వేశారని చెప్పుకుంటున్నరు. ముఖ్యనేత కనుసన్నల్లోనే మొత్తం యంత్రాంగం నడుస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

మిగతా 2లో



## పులివెందులలో దాడుల పర్వం..

- వైసీపీ నేతల ఆస్తులే లక్ష్యంగా దాడులు
- చికెన్ సెంటర్, కౌన్సిల్ అభ్యర్థి చెక్ బుక్కులు తగులబెట్టారు
- భయపెట్టేందుకు 900 కేసులు పెట్టారు
- వైఎస్ అవినాశ్ రెడ్డి

2లో

# ఐదేళ్ల విరామం తర్వాత అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి**

**-- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో షబ్బీర్ అలీ ఫౌండేషన్, దసరా ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి, మాజీ ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ఉత్సవాల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలో గత 36 సంవత్సరాలుగా షబ్బీర్ అలీ ఫౌండేషన్, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలనే సదుద్దేశంతో ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.కరోనా మహమ్మారి ప్రభావం, ఇతర పరిస్థితుల కారణంగా గత ఐదేళ్లుగా దసరా ఉత్సవాలను నిర్వహించలేకపోయామని తెలిపారు. ఐదేళ్ల విరామం తర్వాత తిరిగి కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, సహకారం ఈ ఉత్సవాల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. విజయదశమి పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. దుర్గాదేవి మహిషాసురుడిపై సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ జరుపుకునే ఈ పండుగ ప్రజల్లో ధైర్యం, విశ్వాసం, న్యాయం, ధర్మం పట్ల నిబద్ధతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు.దసరా పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గంగా జమునా తెహజీబ్ సంప్రదాయానికి అనుగుణంగా అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగలను జరుపుకోవడం మన సమాజ ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ విజయదశమి సందర్భంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
కామారెడ్డి పట్టణ ప్రజలందరూ ఐకమత్యంతో ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక, సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తూ మన సంస్కృతిని భావితరాలకు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు..








నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : సింగరేణి యాజమాన్యం మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి పాఠశాల మైదానంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద సరోజా దంపతులు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఏ.ఐ.టి.యు.సి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేకానంద మాట్లాడుతూ దసరా పండుగ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది చెడుపై మంచి సాధించిన విజయానికి మరియు సమాజంలో ఐక్యతకు ప్రతీక అన్నారు. మానవాళిలో ఉన్న సప్త వ్యసనాలు అనే రాక్షస ప్రవృత్తులను అంతం చేసి, ధర్మాన్ని, సన్మార్గాన్ని అనుసరించాలనే గొప్ప సందేశాన్ని ఈ ఉత్సవాలు మనకు అందిస్తాయి అన్నారు. సింగరేణి యాజమాన్యం మందమర్రి ఏరియాలో ఈ పండుగను ఇంత గొప్పగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణను అభినందించారు. కంటికి ఇంపుగా నిలిచే రంగురంగుల బాణసంచా కాల్పులు, సప్త వ్యసనాల రాక్షస దహనం మరియు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ శోభను మరింత పెంచాయని కొనియాడారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేలాదిగా తరలివచ్చిన సింగరేణి ఉద్యోగులు, అధికారులు, ప్రజలకు దసరా శు భాకాంక్షలు తెలియజేశారు,
భేదాభిప్రాయాలు లేని ఐక్యత చిన్న, పెద్ద, హోదా అనే తారతమ్యాలు లేకుండా, చిన్నారులతో సహా కుటుంబ సమేతంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం ఐక్యతకు నిదర్శనమని అన్నారు. అనంతరం సీతారామయ్యా మాట్లాడుతూ సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా కార్మికులు మరియు స్థానిక ప్రజల సంక్షేమం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ దసరా ఉత్సవాలను తిలకించడానికి సింగరేణి ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు, ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కుటుంబ సభ్యులు ఇన్ని వేల మంది మైదానంలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో అందరికీ ఒక విజ్ఞప్తి చేస్తూ ఈ సంవత్సరం ప్రపంచంలో ఎల్ నినో ప్రభావం వలన సరైన వర్షాలు లేక వచ్చే సంవత్సరం వరకు మంచినీటి కరువు ఉంటుంది అలాగే ఎండలు ఎక్కువగా ఉండటం వలన కరెంటు కష్టాలు కూడా మొదలవుతాయి కాబట్టి అందరూ కూడా నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని ఎల్ నినో ప్రభావంకు బాధ్యులు కాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పనిచేసిన అన్ని డిపార్ట్ మెంట్ల వారందరినీ అభినందించారు. ఈ వేడుకల్లో ఎస్ ఓ టు జి ఎం,జి ఎల్.ప్రసాద్, మందమర్రి జడ్జ్ నిరోషా, ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సింగరేణి ఉన్నత అధికారులు, డి వై పి యంలు, సీనియర్ పి ఓ లు, గనుల సంక్షేమ అధికారులు, యూనియన్ ప్రతినిధులు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలకు కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళి

## వరంగల్ సీపీ ఎన్. శ్వేత, ఐపీఎస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులర్పించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.
హనుమకొండలోని అశోక జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పోలీస్ హెడ్క్వార్టర్స్‌కు చేరుకుంది. అక్కడ అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది అమర వీరులకు నివాళులర్పించారు.
దేశ భద్రత, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రజలకు తెలియజేయడం, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సాహసాన్ని, అంకితభావాన్ని స్మరించుకోవడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డిసిపి పరిపాలన రాయల ప్రభాకర్ రావు, మిగతా అడిషనల్ డిసిపిలు, సురేష్, శ్రీనివాస్, ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# వీరుల త్యాగాలు మరువబోము - సి.ఐ రమేష్..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : దేశ రక్షణ, ప్రజా భద్రత కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ కేంద్రంగా పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీస్ అమరవీరుల స్థూపానికి సీ.ఐ రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీ.ఐ రమేష్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమి స్తూ, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎనలేనివని కొనియాడారు. అమరుల త్యాగనిరతి ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్.ఐ నరేష్, కాసిపేట ఎస్.ఐ ఆంజనేయులు, దేవాపూర్ ఎస్.ఐ గంగారాం, రామకృష్ణాపూర్ ఎస్.ఐ శ్రీధర్ సహా సర్కిల్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

# కిసాన్ నగర్‌లో 29 వ డివిజన్ లో ఘనంగా శమీపూజ, రామలీలా ఉత్సవాలు





కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త, నగరంలోని 29వ డివిజన్ కిసాన్ నగర్‌లో కార్పొరేటర్ సోమ్మిడి వేణు ఆధ్వర్యంలో శమీపూజ, రామలీలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరై శమీపూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లా డుతూ.. తొమ్మిది రోజులపాటు అమ్మవారి ఆశీస్సులు పొందిన ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించిన కార్పొరేటర్ సోమ్మిడి వేణును ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం శమీవృక్షానికి పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి జమ్మి పూజను ప్రారంభించారు. రాత్రి విద్యుత్ దీపాల వెలుగులు, టపాసుల మోతల మధ్య నిర్వహించిన రామలీలా కార్యక్రమం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మహిళలు బతుకమ్మ పాటలు, కోలాట గీతాలకు నృత్యాలు చేస్తూ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కార్పొరేటర్ సోమ్మిడి వేణు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టిఆర్ఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లకుమారపు మల్లయ్య



దేవరకొండ నీలగిరి వార్త,టిఆర్ఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గా దేవరకొండ పట్టణ నికి చెందిన సీనియర్ నాయకుడు లకుమారపు మల్లయ్యను నియామకం చేసినట్లు టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ జాగృతిలో కీలక భూమిక పోషించిన మల్లయ్య తన తో సుదీర్ఘకాలం నుండి ప్రయాణం చేస్తున్నారని ఆయన సేవలు టిఆర్ఎస్ పార్టీకి ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని పదవులను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .టిఆర్ఎస్ అభివృద్ధి కోసం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పనిచేయాలని ఆమె తెలిపారు. తనకు తనపై నమ్మకంతో టిఆర్ఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.. వారి ఆశయాల సాధనకు కృషి చేద్దాం

## అమరవీరుల స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర












కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (పోలీస్ ఫ్లాగ్ డే) పురస్కరించుకుని బుధవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు.దేశ రక్షణ, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. కామారెడ్డి జిల్లా నుంచి ఇప్పటివరకు ఏడుగురు పోలీసు అధికారులు, సిబ్బంది అమరులయ్యారని గుర్తుచేసుకున్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మాట్లాడుతూ..

దేశం కోసం, రాష్ట్రం కోసం విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21 అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆ మహనీయుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.జవానులు, పోలీసులు విధి నిర్వహణలో కర్తవ్యానికి ప్రాధాన్యమిస్తూ దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో చైనా దళాల దాడిలో పది మంది కేంద్ర రిజర్వ్ పోలీసు దళ సిబ్బంది వీరమరణం పొందిన ఘటనకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులను ఎదుర్కొంటూ 154 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురు అమరులయ్యారని తెలిపారు. విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కామారెడ్డి జిల్లా నుంచి ఇప్పటివరకు ఏడుగురు పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలు పోలీసు శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ..

విధి నిర్వహణలో అమరులైన పోలీసుల స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమాజ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే శాంతిభద్రతలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ప్రజల రక్షణకు అంకితమవుతున్నారని తెలిపారు. అటువంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని అన్నారు.

అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే ఏ సమయములోనైనా తనను వచ్చి కలవవచ్చు అని తెలిపారు, వెంటనే వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.

కామారెడ్డి జిల్లా పోలీసు అమరవీరుల వివరాలు:

1. కీ.శే.ఎం.డి. కుతుబుద్దీన్, కానిస్టేబుల్: 1989వ సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం పల్లికొండ వద్ద నక్సలైట్లతో జరిగిన ఎదురుకాల్పుల్లో అమరులయ్యారు.
2. కీ.శే.పి. సత్తయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్: 1991వ సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం సుద్దులం వద్ద నక్సలైట్లు పోలీసు బృందాన్ని లక్ష్యంగా చేసుకుని మందుపాతర పేల్చిన ఘటనలో అమరులయ్యారు.
3. కీ.శే. సి.హెచ్. సుబ్బారావు, కానిస్టేబుల్: 1991వ సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం సుద్దులం వద్ద నక్సలైట్లు మందుపాతర పేల్చిన ఘటనలో అమరులయ్యారు.
4. కీ.శే. వి. మారుతి, కానిస్టేబుల్: 1992వ సంవత్సరంలో కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం బురుగిద్ద వద్ద నక్సలైట్లు కేంద్ర రిజర్వ్ పోలీసు దళ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మందుపాతర పేల్చిన ఘటనలో అమరులయ్యారు.
5. కీ.శే.ఎస్. ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్: 1994వ సంవత్సరంలో పద్మాజివాడి రహదారి వద్ద నక్సలైట్ల హింసాత్మక ఘటనలో ప్రాణాలు కోల్పోయారు.
6. కీ.శే. ఎస్.వి. కృష్ణారావు, కానిస్టేబుల్: 1999వ సంవత్సరంలో గాంధారి మండల వారపు సంత వద్ద నక్సలైట్ల కాల్పుల్లో అమరులయ్యారు.
7. కీ.శే.బి. రాములు, కానిస్టేబుల్: 2001వ సంవత్సరంలో తన బంధుమిత్రులతో కలిసి శుభకార్యంలో పాల్గొన్న సమయంలో నక్సలైట్ల కాల్పుల్లో అమరులయ్యారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి, డీఎస్పీలు ఎస్. మధుసూదన్, పి. విట్టల్ రెడ్డి, ఎస్. శ్రీనివాసరావు, గట్టుమల్లు, ఉదయ్ భాస్కర్ ఇన్‌స్పెక్టర్స్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది, ప్రజలకు వివిధ పోటీలు ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

1. విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు: (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 500 పదాలకు మించకుండా వ్యాసరచన.) చివరి తేదీ: 28.10.2026

ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు అంశాలు:
1.సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్ర. 2. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలి

డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు అంశాలు:
1. సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.
2. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర.

ఆసక్తి గల విద్యార్థులు కింది లింక్ ద్వారా నమోదు చేసుకుని, సూచించిన భాషలో కాగితంపై వ్యాసం రాసి, ఫొటో లేదా పీడీఎఫ్ రూపంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. నమోదు లింక్: https://forms.gle/YkeKUscWu5LFYWFH7
మూడు భాషల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయబడును.

2. పోలీసు సిబ్బందికి ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు
తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 500 పదాలకు మించకుండా వ్యాసం రాయాలి. (చివరి తేదీ: 27.10.2026)

సబ్ ఇన్‌స్పెక్టర్, ఆపై స్థాయి అధికారులకు అంశాలు:
1. ప్రజల మన్ననలు, గౌరవం పొందేందుకు పోలీసులు చేయాల్సిన కృషి. 2. క్షేత్రస్థాయిలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం.

కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి సిబ్బందికి అంశాలు:
1.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు.

2.పోలీసు అధికారుల జీవితాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, వాటి వ్యసనాన్ని అధిగమించి వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకునే విధానం.

పోటీల్లో పాల్గొనేవారు తమ పేరు,హోదా, ఇతర వివరాలతో కింది లింక్ ద్వారా నమోదు చేసుకుని,వ్యాసాన్ని ఫొటో లేదాపీడీఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేయాలి.
నమోదు లింక్: ష్ట్రజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/ఖీ 7దీషాూబ ఎ23యణశదీమో6

3. షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు : (చివరి తేదీ: 30.10.2026) –తెలంగాణ రాష్ట్ర పౌరులు పోలీసు సేవలు, ప్రజా భద్రత, నేరాల నివారణ, సమాజ భాగస్వామ్య పోలీసింగ్, పోలీసు అమరవీరుల త్యాగాలు వంటి అంశాలపై గరిష్ఠంగా మూడు నిమిషాల నిడివి గల లఘు చిత్రాలను రూపొందించి పోటీల్లో పాల్గొనవచ్చు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో రూపొందించిన లఘు చిత్రాలను సమర్పించవచ్చు. అలాగే పోలీసు సేవలు, ప్రతిభను ప్రతిబింబించే ఇటీవలి ఛాయాచిత్రాలను కూడా పోటీలకు సమర్పించవచ్చు.
జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు లఘు చిత్రాలు, మూడు ఛాయాచిత్రాలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి ఎంపిక కోసం పంపిస్తారు. ఎంపికైన వారికి ప్రతిభా ధ్రువపత్రాలు అందజేస్తారు.
నమోదు లింక్: https://forms.gle/gVpPmmWFrWZNNRBF6.
పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహించే పోటీలు, కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కోరారు.

## జమ్మి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జమ్మి పూజ కార్యక్రమంలో కామారెడ్డి ము న్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా చైర్ పర్సన్ మాట్లాడుతూ, విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. జమ్మి పూజ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సింహాసనేశ్వరి ఉత్సవ కమిటీ సభ్యులు, సుధీర్ రెడ్డి ,కృష్ణ రెడ్డి ,విష్ణు ,కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక నగర్ కాలనీ లో ఘనంగా శమ్మి పూజలు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
నగరంలోని 33 వ డివిజన్ కరీమాబాద్ మేదరివాడ చిన్న బ్రిడ్జి రోడ్ లోని శ్రీ వినాయక నగర్ కాలనీ బోర్డు వద్ద విజయదశమి పండుగ (దసరా )సందర్భంగా జమ్మి చెట్టు కొమ్మలకు శమ్మి పూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మి కొమ్మలను తీసుకువచ్చి బ్రాహ్మణులచే శాస్త్రయుక్తంగా మంత్రాలూ పటిస్తూ సంస్కృతి సంప్రదాయాలతో శమీ కొమ్మలకు కుంకుమ, పసుపు తో పూజలను అత్యంత వైభవంగా నిర్వహించి కంకణాలు కట్టుకున్నారు.అనంతరం శ్రీ వినాయక నగర్ కాలనీ అధ్యక్షులు కుర్న వెంకన్న పాల్గొని మాట్లాడుతూ పూర్వకాలం వారు మనకు గొప్ప సంపదగా సంస్కృతి, సంప్రదాయాలు మనకు అందించడం జరిగిందని,దానిని కాపాడుకోవడం మనందరి బాధ్యత,ధర్మం అన్నారు.విజయదశమి రోజున షమీ కొమ్మను తీసుకువచ్చి బ్రాహ్మణులచే శాస్త్ర యుక్తంగా పూజలు నిర్వహించి హిందుత్వాన్ని కాపాడుకోవాలని, ఇటువంటి కార్యక్రమాలు సామూహిక స్నేహ సంబందాలు, అనుబంధాలు పెరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పరాశరం శ్రీనివాస్ అయ్యగారు, కుర్న వెంకన్న,శేర్ల సురేష్,టి సత్యనారాయణ, ఏ శేఖర్, పి సంతోష్,టి శ్రీనివాస్,మియాపురం బ్రహ్మం,ఎం సాంబయ్య, వాంద్ర శ్రీనివాస్, టి రాజేష్, పి శ్రీనివాస్, ప్రవీణ్, ఎం రమేష్, రంజిత్, డి రమేష్,మహేష్, మనోజ్, నిర్మలమ్మ,పుర ప్రముఖులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి నిమజ్జన మహోత్సవం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శరన్నవరాత్రి ఉత్సవములు ముగించుకొనీ ఈ రోజు శ్రీ దేవి నవరాత్రి నిమజ్జనం కార్యక్రమమునకు పెద్ద- ఎత్తున మహిళలు మంగళహారతులతో కుటుంబ సమేతముగా వడ్డే పల్లి చెరువు లో అమ్మవారు నిమజ్జనం జరిగింది . అమ్మవారీ శరన్నావ రాత్రి ఉత్సవాలు గత 22వ సంవసత్సరా లుగా అంగరంగా వైభోగంగా జరుపూకున్నామణి అద్యక్షులు, గోరంటల రాజు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,- ప్రతినిధులు సెక్రటరీ మారేడు నర్సయ్య, కోమాకుల కు మార్, వద్వరపు వెంకటచారీ, వేములవాడ కిరణ్,మండల రవీ, ఎర్రం రమేష్, బోట్ల సదానందం, రెడ్డిమల్ల స్వామి, బండి లిశీగస్వామి, మార్గం శ్రీనివాస్, గాదె రాజు, గూడూరు ఓం ప్రకాశ్, బింగి - ముహేష్, గోవిందుల యాదగిరి , కందికట్ల సదానందం గోల్కొండ వెంకటేశ్వర్లు, అడ్డగట్ల వేణు, గోరంటల రాజేష్, సంగా శ్రీకాంత్, పెంటా కేదారి, గోవిందుల, దేవెందర్, కిన్నెర. రమేష్ , వలబోజు అరవింద్, రాధపు రెడ్డి లతో పాటు పెద్ద మొత్తం లో లు భక్తులు, పాల్గోన్నారని గోరంటల రాజు ఈ సందర్భంగా తెలిపారు.

## దసరా పర్వదిన సందర్భంగా 41వ డివిజన్లోని విశ్వనాధ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో.

### ఆలయ చైర్మన్ కన్నీ రవీందర్ ఆధ్వర్యంలో వైభవంగా శమీ పూజలు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
రంగసాయిపేట శంభునిపేట 41 డివిజన్ విశ్వనాథ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ప్రాంగణం కాలనీల అధ్యక్షుడు ఆలయ చైర్మన్ కర్ని రవీందర్ ఆధ్వర్యంలో జమ్మి పూజ అనంతరం రావణ వద కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు అర్బన్ కోపరేట్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మరియు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య హైదరాబాద్ కోర్టు జడ్జి కంచ ప్రసాదు రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర నాయకులు సిద్ధం నరేష్ మాజీ కార్పొరేటర్లు వారి పెల్లి రవి సిద్ధం రాజు గోశాల స్వామి పద్మ కాలనీల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు సత్యనారాయణ వాసుదేవ్ సురేందర్ సదానందం డాక్టర్ రాజగోపాల్ షర్లా అనిల్ కుమార్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో దుర్గామాత శోభయాత్ర



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత శోభయాత్ర బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని అందంగా అలంకరించిన రథంపై చేర్చి మహిళలు మంగళారతులతో ఘన పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ అమ్మవారిని కొలుస్తూ ఆద్యంతం భక్తిపారవశంతో సాగింది. అశేషంగా హాజరైన భక్తులు మహిళలు కోలాటాలతో భజనలు చేస్తూ ఆలయ పరిసరాల గుండా ఊరేగింపు కొనసాగింది. ఆలయ అర్చకులు ఖడ్గ విన్యాసాలు మేళ తాళాలతో దేవాలయ ప్రాంగణం మారుమోగిపోయింది . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయంలో దుర్గామాతను ఏర్పాటు చేసి నవరాత్రులు పూజలు ఘనంగా నిర్వహించామని ఈ ఏడాది సైతం 9 రోజులు విశేషమైన పూజలతో పాటు మహిళలచే కుంకుమార్చన సరస్వతీ పూజ తో పాటు మహిళలు దీక్షను స్వీకరించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కూరెళ్ల ఇంద్రాచారి , వింజమూరి బ్రహ్మాచారి, చేపూరి జగన్ చారి ,చేపూరి భీష్మాచారి , శ్రీనివాసచారి, మోర శ్రీదేవి, కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ వేడుకలు.

- ముఖ్యఅతిథిగా కొండా సురేఖ
- రావణ ప్రతిమకు నిప్పంటించిన గుండు సుధారాణి
- వివిధ రకాల మిరిమిట్లు గొలిపే బాణాసంచాల ఏర్పాట్లు
- ఆకట్టుకున్న దూపకుంట కరుణాకర్ కళాబృందం వారు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణవద కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినారు. మాజీ మంత్రి, తూర్పు శాసనసభ్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరు కాగా, విశిష్ట అతిథిగా విచ్చేసిన కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (ఖుఖణూ) చైర్పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యు ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి రావణ ప్రతిమ కు నిప్పంటించినారు. ప్రత్యేక అతిథులుగా హైదరాబాద్ ఫ్యామిలీ కోర్టు సెషన్స్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు, 42 వడివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వడివిజన్ మాజీ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ లు విచ్చేసినారు. అంతకుముందు దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాముడు రావణాసురున్ని వధించిన రోజైన విజయదశమి నాడు దసరా పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవ సమితి వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. గుండు సుధారాణి మాట్లాడుతూ రావణ వధ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ విజయదశమి రోజున మనందరం ప్రతి సంవత్సరం దసరా పండుగను జరుపుకుంటున్నామని, ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. డాక్టర్ కంచ ప్రసాద్ మాట్లాడుతూ ఆనాడు రావణుడి ఆగడాలను అరికట్టడానికి శ్రీ రాముడు రావణున్ని సంహరించారని అన్నారు. ఇది ప్రజలందరి విజయంగా భావించిన ఈ విజయదశమి రోజున దసరా పండుగను జరుపు కుంటున్నామని, ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. శంకేసి శంకర్ రావు మాట్లాడుతూ గత 43 సంవత్సరాల క్రితం రంగశాయిపేటలోని కొంతమంది పెద్దలు ప్రారంభించిన ఈ రావణవద కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో 42 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వడివిజన్ మాజీ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ లు ప్రసంగించినారు. దసరా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ వందన సమర్పణ చేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, ముఖ్య సలహాదారులు ముత్తినేని రామమూర్తి, మండల లక్ష్మయ్య, డాక్టర్ పోతు దర్శనం, బివి రామకృష్ణ ప్రసాద్, మడుపోజు రామ్మూర్తి, ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్ రావు, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు బక్కి వంశీ, పాకాల మనోహర్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్, కార్యదర్శులు బజ్జూరి వీరేశం, పస్తం బిక్షపతి, కత్తెరపల్లి వేణు, కమిటీ సభ్యులు ఏలుగు అశోక్, అల్లం వీరస్వామి, దేవునూరి వెంకటేశ్వర్లు, గుండు నవీన్ కుమార్ లతోపాటు రామాలయం ధర్మకర్తలు ఆవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, నాగమయ్య గుడి ధర్మకర్తలు శంకేషి అనిల్ కుమార్, వనం వేణు, మేరవాడ శివాలయం ధర్మకర్త పాలకుర్తి సుమన్, స్థానిక నాయకులు మంతెన సునీత, ఇటికాల అశోక్, బోలుగొడ్డు అనిల్ కుమార్, సయ్యద్ బషీర్, కర్ర కుమార్, వడ్డే శిరీష్, ఉప్పునూతల శివ, మునుకుంట్ల విజయ, అంబటి రమ మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవంబర్ 6న జరిగే నరకాసుర వద కార్యక్రమానికి

- జిల్లా కలెక్టర్ సత్య శారద ఆహ్వాన పత్రం అందించిన.
- నిర్వహణ కమిటీ సభ్యులు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించుటకు చేస్తున్న నరకాసుర వద ఉత్సవ కార్యక్రమం జయప్రదం కావడానికి భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలగకుండా తగు ఏర్పాట్లు చేయించుటకు తాను చొరచూపుతానని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు నరకాసురవద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను కలిసి వినతి పత్రం ఇచ్చినారు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని దీపావళి పండుగ సందర్భంగా నరకాసుర వద ఉత్సవములు అతి వైభవంగా జరుగును 58 ఫీట్ల ఎత్తుతో కూడిన నరకాసురుని విగ్రహం నకు బాంబులు అమర్చి పేల్చి వేస్తామని ఇట్టి కార్యక్రమానికి మాజీ మంత్రి వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొండ సురేఖ తో పాటు ఇతర ప్రతినిధులు అధికారులు వేలాది మంది భక్తులు పాల్గొంటారని సభ స్థలంలో విద్యుత్ అలంకరణ బ్యారికేడ్ స్టేజి ఆధునిక మైక్ సౌండ్ సిస్టం 6 ఎల్ఈడి లు కూడా మైదాన గ్రౌండ్లో శానిటేషన్ పనులు నిర్వహించలని శాంతి భద్రతల పరిరక్షణకు పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయించాలని నరకాసుర వద ఉత్సవ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి నరకాసుర వద ఉత్సవములు జరుగు విధానాన్ని కలెక్టర్ కి తెలియపరచి వినతి పత్రం ఇచ్చినారు వినతి పత్రం ఇచ్చిన వారిలో నరకాసుర వద ఉత్సహ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి మరుపల్ల గౌతం వనం కుమార్ ఆవు నూరి రామన్న కాటం సతీష్ ఆవు నూరి ఐలేశం కుండె సదానందం గౌడ కోటేశ్వర్ బలభద్ర శివకృష్ణ లు ఉన్నారు.

# మునుగోడు గడ్డ బిడ్డ ఆధ్వర్యంలో రాచకొండ దసరా సంబురాలు!

- గట్టుప్పల్‌లో నేడు ఆటపాటల సందడి.. సినీ, జానపద కళాకారులతో ప్రత్యేక కార్యక్రమాలు
- మునుగోడు భూములకు సాగునీరే లక్ష్యం.. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి కావాలి
- కుటుంబ సమేతంగా తరలిరావాలి.. డాక్టర్ ఈఎల్‌వీ భాస్కర్ పిలుపు

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 21: మునుగోడు గడ్డ బిడ్డ.. తెరటుపల్లి వాసి డాక్టర్ ఈఎల్‌వీ భాస్కర్ ఆధ్వర్యంలో నేడు గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే రాచకొండ దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. రాచకొండ దసరా ఉత్సవ సమితి, డాక్టర్ ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ సంయుక్తంగా గురువారం గట్టుప్పల్‌లో నిర్వహించనున్న ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సినీ, జానపద కళాకారుల ఆటపాటలతో ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు.

**మునుగోడు భూములకు నీరెప్పుడు?**
సాగునీటి కోసం ఎదురుచూస్తున్న మునుగోడు ప్రాంత రైతుల భూములకు శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారా నీరందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని డాక్టర్ ఈఎల్‌వీ భాస్కర్ ఆకాంక్షించారు. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి బీడువారిన భూములకు సాగునీరు అందించాలని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి సాగునీరు కీలకమని స్పష్టం చేశారు.

**ప్రజలంతా తరలిరావాలి**
గట్టుప్పల్‌లోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం సాయంత్రం 4 గంటలకు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మునుగోడు నియోజక వర్గ ప్రజలతోపాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, యువత, మహిళలు, పెద్దలు కుటుంబ సమేతంగా తరలివచ్చి దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని డాక్టర్ ఈఎల్‌వీ భాస్కర్ పిలుపునిచ్చారు. ఉత్సవాలకు వచ్చే వారికి భోజన సదుపాయాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.



## ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలో ఘనంగా అమ్మవారి నవరాత్రుల మహోత్సవం..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త..ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ ప్రెసిడెంట్ అట్టేపల్లి రామప్రభు అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రులను పురస్కరించుకుని ఘనంగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు, మహిళలు మరియు చుట్టుపక్కల కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరూ అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో అమ్మవారి నవరాత్రుల వేడుకలు వైభవంగా జరిగాయి.

## ఎంవైపి క్రూ (హ్యూమానిటీ ఫస్ట్) వారి ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు, రావణ దహనం ..





శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో ఎంవైపి క్రూ (హ్యూమానిటీ ఫస్ట్) వారి అద్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు నిర్వహించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రావణ దహనం కార్యక్రమాన్ని నిర్వహిశీచారు. పోచమ్మ తల్లి గుడి ఆవరణలో షమీ పూజ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం ఆడపడుచులు దాండియా ఆటపాటలతో అలరించారు. అనంతరం వేలాది భక్తుల నడుమ రావణ దహనం కన్నుల పండుగగా సాగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంవైపి క్రూ (హ్యూమానిటీ ఫస్ట్ ) నిర్వాకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

## దసరా సందర్భంగా జగదీశ్వర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలియజేసి, పలువురు పార్టీ నాయకుల తో కలిసి పండుగ శుభాకాంక్షల వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దసరా పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు నింపాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బేరి రాంచందర్ యాదవ్, గిరి, యాదన్న గౌడ్, ఎన్ ఎస్ యు ఐకార్యదర్శి చంద్ర మౌళి, సతీష్, సాయి లోహిత్, శశి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లకొండలో ఘనంగా వైపీఎల్ క్రికెట్ పోటీలు

### క్రీడాకారులకు సర్పంచ్ కొండల్ యాదవ్ ప్రోత్సాహం

### వైపీఎల్ విజేతలకు నగదు బహుమతులు అందజేత

### క్రీడలతో యువతలో ఐకమత్యం

### ఎల్లకొండ సర్పంచ్ కొండల్ యాదవ్









నీలగిరి వార్త వికారాబాద్ జిల్లాప్రతి నిది నవాబ్ పేట్ మండలం దసరా పండుగను పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో నిర్వహించిన వైపీఎల్ (వై.పి.యల్ ) క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది.గత 15 ఏళ్లుగా గ్రామంలో వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు.ఈ ఏడాది టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన జట్లకు గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు.

టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి సాధించిన జట్టుకు రూ.5 వేల నగదు, జ్ఞాపికలను, ద్వితీయ బహుమతి సాధించిన జట్టుకు రూ.2,500 నగదు, జ్ఞాపికలను అందించారు.ఏటా టోర్నమెంట్ నిర్వహించడం ద్వారా గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం పెంపొందుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు.15 ఏళ్లుగా వైపీఎల్ టోర్నమెంట్ కొనసాగుతుండటం గ్రామంలో క్రీడల పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. హాఫీజ్ పెట్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రావణ దహనం బాణాసంచా కాల్చి దాండియా ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు కార్యక్రమానికి ఈ సంవత్సరం శ్రీ వినాయక నవరాత్రి మహోత్సవాలలో లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్న పొట్ట మల్లేష్ యాదవ్ కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసి రామబాణం వేసి రావణ దహనం చేశారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో నిమ్మల గోపాల్ గౌడ్ , బాలింగ్ లక్ష్మయ్య, కనకమామిడి యాదయ్య, బలింగ్ యాదగిరి, తలారి లక్ష్మయ్య, తలారి భీమయ్య, అశోక్ ముదిరాజ్ ,బాలింగ్ గౌతమ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ సుదర్శన్, శేఖర్ గౌడ్, జితేందర్ యాదవ్, ఆనంద్ గౌడ్, హనుమాన్ యూత్ అధ్యక్షులు కనకమామిడి నరేందర్ గౌడ్ సురేందర్ గౌడ్ మన్నే వెంకటేష్, కుమ్మరి శ్రీశైలం, దేవేందర్, పాండు,చేగురి సాయి, రాజేష్ యాదవ్, వినోద్ ముదిరాజ్ నరేష్, , దిలీప్ ,ప్రవీణ్ యాదవ్, శ్రీకాంత్, రాము, నవీన్, హాఫీజ్ పెట్ గ్రామ పెద్దలు పరిసర ప్రాంత ప్రజలు యువతీ యువకులు తదితరులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ముబారక్ పూర్ గ్రామంలో ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు పదవరోజు వైభవంగా ఊరేగింపు. గ్రామ సర్పంచ్ జామ జయయ్య

మాల ధారణ చేసిన భక్తులను సన్మానించిన ఉపసర్పంచ్. వడ్ల రాములు పార్వతమ్మ



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగాయి తొమ్మిది రోజులపాటు గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహిస్తూ భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు పదో రోజు దుర్గామాతను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్లడంతో గ్రామం అంతా ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాలు సంతోషంగా సుఖంగా ఉండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు తొమ్మిది రోజులపాటు నిర్వహించిన పూజ కార్యక్రమాలతో గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది పదో రోజు అమ్మవారిని ఊరేగింపుగా తీసుకు వెళ్లే కార్యక్రమం భక్తుల సందడి మధ్య కొనసాగింది భక్తి పాటలు జై దుర్గా మాత నినాదాలతో గ్రామ వీధులన్నీ మారుమోగాయి గ్రామ ప్రజలు మహిళలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ఘనంగా 6వీడ్కోలు పలికారు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ ఊరేగింపు గ్రామంలో ప్రజల్లో భక్తి భావాన్ని ఐక్యతను చాటిచెప్పింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జామ జయయ్య మాట్లాడుతూ ముబారక్ పూర్ గ్రామంలో తొమ్మిది రోజులపాటు దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు. పొందడం ఆనందంగా ఉందన్నారు దుర్గ మాత కృపతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిర్యాలని ఆకాంక్షించారు

## హైదర్‌నగర్‌లోని శ్రీ జయదుర్గా

మైసమ్మ దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ముగింపు..





కూకట్ పల్లి నీలగిరి వార్త మహోత్సవాలలో భాగంగా వి జయ దశమి రోజున శ్రీ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.చెరుకు గడను ధరించి,భుజాలపై చిలుకలను,మెడలో రుద్రాక్ష,ముత్యాల మాలల తో, పసుపు-గులాబీ రంగు పట్టు పరికి ణీ,బంగారు కిరీటం,న్వర్ణాభ రణాలతో అలంకృతమై అమ్మవారు రాజరాజేశ్వరీ స్వరూపంలో దర్శనమివ్వగా,భక్తులు తన్మయత్వంతో అమ్మవారిని దర్శించు కుని తరించారు.అమ్మవారి చుట్టూ గులాబీ, మల్లె, చేమంతి, మందార పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం నుండి ఆలయంలో , సహస్రా కుంకుమార్చన, పూర్ణహుతి నిర్వహించారు. సాయంత్రం మహిళా భక్తులుచే లలితా సహస్రనామ పారాయణం చేశారు.సాయంత్రం వరకు కూడా భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.రాత్రి 7 గంటలకు అమ్మవారి ఊరేగింపు ప్రారంభం అయింది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి గుర్రపు బగ్గిలో అమ్మవారిని ఊరేగింపుతొ పా టు అమ్మ వారి భక్తులు స్వయంగా దేవత రూపాలు ధరించి భక్తులను అలరిం చారు. మహిళా భక్తులు హారతిలతో పాల్గొన్నారు. దీనిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మైన బ్యాండ్ మేళం యొక్క విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి సతీష్ బాబు తెలిపారు.

వచ్చిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఈవో సతీష్ బాబు దేవాలయంలో నిర్వహించిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అమ్మవారి కృపాకటాక్షాలతో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా, సమయపాలనతో విజయ వంతంగా ముగిశాయి.ఈ మహోత్సవాల విజయవంతమైన నిర్వహణకు సహక రించిన ప్రతి ఒక్కరికీ ఆలయ నిర్వాహ కులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఉత్సవాల సందర్భంగా ఆల య అర్చకులు చందుస్వామి, నవీన్ స్వామి,క్లర్క్ లక్ష్మణ్ తదితర ఆలయ సిబ్బంది విశ్రాంతిని సైతం లెక్క చేయ కుండా అహర్నిశలు సేవలందించారు. ఋత్వికులు అజయ్ స్వామి,వినయ్ స్వామి పూజా కార్యక్రమాలతో పాటు కల్యాణ మహోత్సవం,మహాచండీ హో మాన్ని శాస్త్రోక్తంగా,సంప్రదాయబద్ధంగా నిర్వహించి ఉత్సవాల విజయానికి విశేషంగా కృషి చేశారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా దాతలు శివశ్రీ లింగైక్య నేతి శ్రీశైలం వారి కుటుంబ సభ్యులు ప్రసాద, అన్నప్రసాద సేవల్లో పాల్గొనడంతో పాటు అమ్మవారి ఊరేగిం పు విజయవంతంగా సాగేందుకు కీలకం గా సహకరించారు




## బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ..

బీమా రంగంలో ఆటోమేటిక్ రూట్‌లో 100 శాతం ఎఫ్‌డీఐకి (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు) అనుమతిస్తూ చట్టానికి చేసిన మార్పులను కేంద్రం తాజాగా నోటిఫై చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, ఎల్ఐసీలో మాత్రం ఈ తరహా పెట్టుబడులు 20 శాతానికి పరిమితమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. దీంతో, విదేశీ పెట్టుబడి దారులు భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీల్లో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, ఈ పెట్టుబడులకు ఐఆర్‌డీఏ అనుమతులు అవసరమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో తెలిపింది.
బీమా కంపెనీల్లో ఆటోమేటిక్ రూట్‌లో విదేశీ పెట్టుబడులను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ పార్లమెంటు గతేడాది కొత్త బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. సబ్కా బీమా సబ్కీ రక్షా బిల్లు పేరిట ఇన్సూరెన్స్ చట్టంలో సవరణలకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో ఇన్సూరెన్స్ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని అన్నారు. దేశ నలుమూలలకూ ఇన్సూరెన్స్ సేవలు విస్తరిస్తాయని చెప్పారు.
అప్పటికే విదేశీ పెట్టుబడులకు మార్గాలు ఉన్నప్పటికీ చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని కూడా ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. వివిధ కారణాలతో భారత్‌లో భాగస్వామ్య కంపెనీలు లభించక మిన్నకుండిపోయిన విదేశీ కంపెనీలు దేశంలోకి వస్తాయని చెప్పారు. ఇది అంతిమంగా వినియోగదారులకు లాభం చేకూరుస్తుందని మంత్రి అన్నారు. ఈ రంగంలో పోటీ పెరిగి యూజర్లకు ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చమురు చుర్రు.. సూచీలు బేజారు



ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం మళ్లీ నష్టాల్లో పయనించాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, ముడిచమురు ధరలు 2022 నాటి గరిష్ఠ స్థాయి 125 డాలర్లకు చేరడం, అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ట్రెండ్, విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ ఇందుకు కారణమయ్యాయి. ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,237.5 పాయింట్ల వరకు పతనమై 76,258.86 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి మార్కెట్ మళ్లీ కోలుకుంది. దాంతో సూచీ 582.86 పాయింట్ల నష్టంతో 76,913.50 వద్ద ముగిసింది. నిఫ్టీ 180.10 పాయింట్లు కోల్పోయి 23,997.55 వద్ద స్థిరపడింది. బీఎ?సఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.5.33 లక్షల కోట్లు తగ్గి రూ.463.29 లక్షల కోట్లకు (4.86 లక్షల కోట్ల డాలర్లు) జారుకుంది.
పసిడి పెరిగే.. వెండి తగ్గే: దేశీయంగా విలువైన లోహాలు మిశ్రమ ట్రెండ్‌ను కనబరిచాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర రూ.2,000 పెరిగి రూ.1,54,800కు చేరుకుంది. కిలో వెండి మాత్రం రూ.1,800 తగ్గుదలతో రూ.2,42,700కు జారుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒకదశలో 4,635.52 డాలర్లు, సిల్వర్ 73.69 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.
నేడు మార్కెట్లకు సెలవు: మహారాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మే 1న (శుక్రవారం) స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎ?సఈ, ఎన్ఎ?సఈతో పాటు ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లకు సెలవు. మార్కెట్లు మళ్లీ సోమవారం (4వ తేదీ) యధావిధిగా పనిచేస్తాయి.

# పెరిగిన వెండి, బంగారం ధరలు.. ఈ రోజు ఎంతంటే..

పసిడి ప్రియులకు ఊరట కలిగించేలా నిన్న (శుక్రవారం) బంగారం ధరలు తగ్గిన సంగతి తెలిసిందే. నిన్న(శుక్రవారం) హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,50,600 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,38,050 రూపాయల వద్ద..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,12,950 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. ఈ రోజు బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 330 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 300 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 250 రూపాయలు పెరిగింది.
టీడీపీ సీనియర్ నేత వల్లభనేని బాబురావు కన్నుమూత గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,50,930 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,38,350 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,13,200 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.




వెండి ధరలు..
బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు పెరుగుతూపోతున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి 25,500 రూపాయల వద్ద.. కేజీ వెండి 2,55,000 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. ఈ రోజు వెండి ధరలు పెరిగాయి. 100 గ్రాములపై 1000 రూపాయలు పెరిగింది. కేజీపై 10 వేల రూపాయలు పెరిగింది. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ మార్కెట్‌లో 100 గ్రాముల వెండి 26,500 రూపాయల వద్ద..
కేజీ వెండి 2,65,000 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

## రెండు వారాల పాటు మైదాను తినడం మానేస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే

మైదా మనకు తెలియకుండానే రోజువారీ ఆహారంలో భాగమైపోయిన పదార్థం. బ్రెడ్, బిస్కెట్లు, నూడుల్స్, కేకులు, పేస్ట్రీలు వంటి అనేక వంటకాలలో దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రుచిగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు తక్కువగా ఉండటం, జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండడంతో, ఆరోగ్య నిపుణులు దీనిని పరిమితం చేయాలని సూచిస్తున్నారు. అందుకే కొందరు కొంతకాలం మైదాను పూర్తిగా మానేసి శరీరంలో వచ్చే మార్పులను గమనిస్తున్నారు. కేవలం రెండు వారాల పాటు మైదా తీసుకోకుండా ఉంటే కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.
జీర్ణ వ్యవస్థకు..మైదాను ఆహారం నుంచి తొలగించడంతో జీర్ణక్రియలో మెరుగుదల కనిపిస్తుంది. ఫైబర్ లేని మైదా జీర్ణక్రియను మందగింపజేస్తుంది. దానికి బదులుగా సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు తీసుకుంటే ఉబ్బరం తగ్గి, పొట్ట తేలికగా అనిపిస్తుంది. అలాగే శక్తి స్థాయిలు స్థిరంగా మారుతాయి. మైదాతో తయారైన పదార్థాలు రక్తంలో చక్కెరను వేగంగా పెంచి, వెంటనే తగ్గిస్తాయి. దీంతో అలసట, నీరసం వస్తాయి. మైదా మానేయడం వల్ల ఈ మార్పులు తగ్గి, శక్తి స్థాయి సంతులితంగా ఉంటుంది. ఆకలి కూడా నియంత్రణలోకి వస్తుంది. మైదా ఎక్కువసేపు తృప్తిని ఇవ్వదు కాబట్టి తరచూ తినాలనిపిస్తుంది. కానీ ఫైబర్, ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు నిండుగా అనిపించి అనవసరంగా తినడం తగ్గుతుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది.
చర్మ సంరక్షణకు..
మైదా పదార్థాల్లో ఎక్కువగా ఖాళీ క్యాలరీలు, చక్కెరలు, కొవ్వు ఉంటాయి. వీటిని తగ్గించడం వల్ల అదనపు క్యాలరీలు తగ్గి, కొంతవరకు బరువు నియంత్రణలోకి వస్తుంది. ఉబ్బరం కూడా తగ్గినట్లు అనిపిస్తుంది. చర్మంపై కూడా స్వల్ప మార్పులు కనిపిస్తాయి. ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడంతో శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, మొటిమలు లేదా చర్మ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. మైదా మానేసిన మొదటి రోజుల్లో తినాలనే కోరికలు పెరగవచ్చు. ముఖ్యంగా బ్రెడ్, బేకరీ పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారికి ఇది సహజమే. అయితే కొద్ది రోజుల్లోనే శరీరం అలవాటు పడడంతో ఈ కోరికలు తగ్గిపోతాయి. మైదా పిండిని మానేయడం వల్ల ఈ విధంగా మన శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.
వీటిని తీసుకోవాలి..



మైదాను మానేటప్పుడు దానికి బదులుగా సంపూర్ణ గోధుమలు, జొన్నలు, రాగులు, ఓట్స్, పప్పులు వంటి పోషకాహారం తీసుకోవడం అవసరం. కేవలం మైదాను మానేయడం సరిపోదు, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రెండు వారాల పాటు మైదాను దూరం పెట్టడం ద్వారా శరీరంలో వచ్చే చిన్న మార్పులను గమనించవచ్చు. ఇది కఠిన నియమం కాదు, కానీ మన ఆహారం శరీరంపై ఎలా ప్రభావం చూపుతుందో అర్థం చేసుకునేందుకు మంచి అవకాశమని నిపుణులు సూచిస్తున్నారు.



## ఈ లక్షణాలు కనిపిస్తే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం సరిగ్గా లేనట్లే.. ఏం చేయాలంటే..?

ఐఅస్త్రవర్అజవ ాఎర్వఎ । ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు, ప్రాసెస్డ్ ఆహారం, ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలతో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎక్కువమందిలో కనిపిస్తున్నాయి. చాలా సందర్భాల్లో బయటికి కనిపించే లక్షణాలనే పట్టించుకుంటారు కానీ వాటి మూల కారణం గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంతో సంబంధం ఉండొచ్చని గుర్తించరు. అందుకే గట్ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరం. ఇక శరీర ఆరోగ్యానికి గట్ ఎంత ముఖ్యమో కొత్త పరిశోధనలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి.
సెకండ్ బ్రెయిన్ గా పిలిచే గట్ సరిగా పనిచేయకపోతే, అది కేవలం జీర్ణక్రియకే కాకుండా మెదడు పనితీరు, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. 16వ ప్రోబయోటిక్ సింపోజియంలో నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్‌లో 10 మందిలో 7 మంది ఏదో ఒక గట్ సమస్యతో బాధపడుతున్నారని వెల్లడైంది.

జీర్ణ వ్యవస్థలో వాపు పెరిగితే..
గట్ అసమతుల్యతఅనేది చాలా సార్లు స్పష్టంగా కనిపించని లక్షణాల ద్వారా బయటపడుతుంది. వీటిని సాధారణంగా గమనించకుండా వదిలేస్తారు. అయితే ఈ సంకేతాలను ముందుగానే గుర్తిస్తే, ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. గట్ అసమతుల్యతను సూచించే సంకేతాల గురించి వైద్యులు వివరిస్తున్నారు. గట్ అసమతుల్యతకు ఒక ముఖ్య సంకేతం తలలో నిరంతరం చుండ్రు లేదా దురద. గట్‌లో ఇన్‌ఫ్లమేషన్ పెరిగితే అది చర్మంపై కూడా ప్రభావం చూపుతుంది. మంచి బ్యాక్టీరియా, చెడు బ్యాక్టీరియా మధ్య సమతుల్యత కోల్పోతే ఈ సమస్యలు వస్తాయి. అలాగే కారణం తెలియని అలసట కూడా గట్ సమస్యలకు సంకేతంగా నిలుస్తుంది. సరిపడా విశ్రాంతి తీసుకున్నా కూడా అలసటగా అనిపిస్తే, అది శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా శోషించకపోవడం వల్ల అవుతుంది. చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం..

మూడవ లక్షణం మూడ్ స్వింగ్స్ లేదా ఆందోళన. గట్, మెదడు మధ్య ఉన్న సంబంధం (గట్-బ్రెయిన్ యాక్సిస్) వల్ల గట్ ఆరోగ్యం ప్రభావితం అయితే సెరోటోనిన్ ఉత్పత్తి తగ్గి భావోద్వేగాల్లో మార్పులు వస్తాయి. అలాగే బ్లోటింగ్ (ఉబ్బరం), అసమాన మల విసర్జన కూడా గట్ సమస్యలకు ప్రధాన సంకేతాలు. ఇవి ఇర్రిటబుల్ బవెల్ సిండ్రోమ్ వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈ లక్షణాలు నిరంతరం ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరం. చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం కూడా గట్ అసమతుల్యతకు మరో సూచన. గట్‌లో చెడు బ్యాక్టీరియా పెరిగితే అవి చక్కెరపై ఆధారపడతాయి. దీంతో తీపి తినాలనే కోరిక పెరుగుతుంది. చర్మంపై మొటిమలు లేదా బ్రేకౌట్స్ రావడం కూడా గట్ ఆరోగ్యంతో సంబంధం కలిగి ఉంటుంది.
అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ ను తింటే..
అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం వల్ల గట్ బలహీనపడి చర్మ సమస్యలు పెరుగుతాయి. తరచూ జలుబు, ఇన్ఫెక్షన్లు రావడం లేదా రోగనిరోధక శక్తి తగ్గడం కూడా గట్ సమస్యల వల్లే జరుగుతుంది. ఎందుకంటే శరీరంలోని 70 ఇమ్యూన్ కణాలు గట్‌లోనే ఉంటాయి. ఇక గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం, ఫెర్మెంటెడ్ ఫుడ్స్ తీసుకోవడం, తగినంత నీరు తాగడం అవసరం. అలాగే సరైన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, రోజువారీ వ్యాయామం కూడా ముఖ్యమైనవి. గట్ ఆరోగ్యం శరీర మొత్తం ఆరోగ్యానికి పునాది. శరీరం ఇచ్చే చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైతే వైద్యులను సంప్రదించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# హద్దుల్లో ఉండండి

## బాడీ షేమింగ్ ట్రోలర్స్‌పై పాయల్ రాజ్‌పుత్ ఫైర్



టాలీవుడ్ బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ (ఝుఝుశ్రీ ఝుయిజూబ్) సోషల్ మీడియా వేదికగా అసభ్యకర కామెంట్స్ చేసే ట్రోలర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆర్‌ఎక్స్ 100' చిత్రంతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'వెంకీ మామ', 'మంగళవారం' వంటి చిత్రాల్లో విభిన్నమైన నటనతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పాయల్.. ఇటీవల తన బాడీ షేప్‌ను టార్గెట్ చేస్తూ నెట్టింట కొందరు చేస్తున్న వల్గర్ ట్రోలింగ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. తన తాజా వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, అసభ్యకరమైన రీతిలో కామెంట్లు, అసభ్యకర "మీలాంటి వారిని చూస్తే సిగ్గేస్తోంది! నా శరీర రూపాన్ని ప్రస్తావిస్తూ ఆ వీడియోలను షేర్ చేస్తూ, అసహ్యకరమైన కామెంట్స్ రాస్తున్న ప్రతి ఒక్కరికీ సిగ్గుండాలి. ఇది నా శరీరం.. నా సైజ్.. నా గర్వం. నా శరీరం మీ డిబేట్‌లకు, మీ చెత్త అభిప్రాయాలకు లేదా మీ అసభ్యతకు చర్చనీయాంశం కాదు. మీ హద్దుల్లో మీరు ఉండండి.. మీ పనేదో మీరు చూసుకోండి!" అంటూ హెచ్చరించారు.

## నవరాత్రి వేడుకల్లో మాళవిక మోహనన్ సందడి..



## కాజల్‌కు టాలీవుడ్‌లో తగ్గుతున్న అవకాశాలు..

### బాలీవుడ్ వైపు అడుగులు?

గ్లామర్ గాళ్స్ గేమ్‌లో తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న 'చందమామ' కాజల్ అగర్వాల్ ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన వరుస సినిమాలతో సందడి చేసిన ఈ బ్యూటీ.. ఇప్పుడు తెలుగు సినిమాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చూసిన కాజల్.. ఇకపై బాలీవుడ్ ప్రాజెక్టులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబోతుందా!? టాలీవుడ్‌కు క్రమంగా దూరమవుతోందా? అనే చర్చలు ఫిల్మ్ సర్కిల్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.కాజల్ పేరు వినిపిస్తే చాలు.. అందమైన చిరునవ్వు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, గ్లామర్‌తో కూడిన స్క్రీన్ ప్రెజెన్స్ గుర్తొస్తాయి. టాలీవుడ్‌తో తన జర్నీని మొదలుపెట్టిన ఈ బ్యూటీ.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలను అందిపుచ్చుకుంది. కమర్షియల్ ఎంటర్‌టైనర్స్ నుంచి ఫ్యామిలీ డ్రామాల వరకు విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. తనదైన స్టైల్, స్క్రీన్ అప్పీల్‌తో యూత్‌లోనూ మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఒక దశలో టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల జాబితాలో తన పేరును బలంగా నిలబెట్టుకున్న కాజల్.. దశాబ్దానికి పైగా వెండితెరపై తనదైన ముద్ర వేసింది.






## 'రామాయణం' నుంచి రావణాసురుడిగా యశ్ అదిరిపోయే గ్లింప్స్..

### శివ తాండవ సోత్రంతో భీభత్సం

నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'రామాయణం' నుంచి మేకర్స్ దసరా పర్వదినం సందర్భంగా ఒక పవర్‌ఫుల్ మ్యూజికల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు

. ఈ చిత్రంలో రాక్‌స్టార్ యశ్ అత్యంత శక్తివంతమైన రావణాసురుడి పాత్రలో నటిస్తుండగా, రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ వీడియోలో యశ్ రావణుడి గెటప్‌లో కనిపిస్తూ తన ఇంటెన్స్ లుక్ మరియు భీకరమైన అభినయంతో అంచనాలను తారాస్థాయికి చేర్చారు.

సుమారు రెండు నిమిషాల నిడివి గల ఈ వీడియోలో రావణుడి భక్తి, శివుడిపై అతనికి ఉన్న నిబద్ధతను ఎంతో గ్రాండ్‌గా చూపించారు. చేతిని కోసుకుని నుదుట త్రిపుండ్ర ధారణ చేయడం, శివుడి విగ్రహం ముందు హారతి ఇవ్వడం, ఆపై 'శివ తాండవస్తోత్రం' బ్యాక్‌గ్రౌండ్‌లో రావణుడు చేసే ఉగ్ర తాండవం ప్రేక్షకులను రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తున్నాయి. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించగా, డాక్టర్ కుమార్స్ విశ్వాస్ సాహిత్యం సమకూర్చారు. హిందీ వెర్షన్‌కు విశాల్ దద్లానీ తనత్రం అద్భుతమైన గాత్రం అందించారు.

## దసరా కానుకగా కూతురి ఫోటో షేర్ చేసిన దీపికా-రణవీర్..

### పాప పేరు ఏదంటే?



బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొనే, రణవీర్ సింగ్ తమ అభిమానులకు దసరా పర్వదినం సందర్భంగా అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. తమ చిన్నారి రెండవ కూతురి ఫోటోను షేర్ చేయడంతో పాటు ఆ పాప పేరు 'దేవి పదుకొనే సింగ్' అని అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ దంపతులకు 'దువా' అనే మరో కూతురు ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ లైఫ్ విషయానికి వస్తే, దీపికా షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమాతో పాటు అల్లు అర్జున్ సరసన 'రాకా' చిత్రంలో నటిస్తుండగా, రణవీర్ సింగ్ 'ధురంధర్' విజయాల జోరుతో పాటు కొత్తగా 'ప్రళయ్' అనే భారీ యాక్షన్ ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టారు. అటు పర్సనల్ లైఫ్, ఇటు కెరీర్‌పరంగా ఈ టాలెంటెడ్ కపుల్ ఫుల్ హ్యాపీ మూమెంట్స్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v ), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.